

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 02 2023 | www.navatelangana.com

పోరు..జోరు

రాత్రి సభలు, ర్యాలీలతో హీటెక్కుతున్న రాజకీయం





- ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు
- ఇబ్రహీంపట్నంలో పాత ప్రత్యర్థులే..
- ఇంకా తేరుకోని బీజేపీ అభ్యర్థి
- పార్టీల్లో చేరికల్లో మునిగి తేలుతున్న అభ్యర్థులు
- వ్యూహ ప్రతివ్యూహాల్లో నేతలు నిమగ్నం
- ఓటరు లిస్టులను జల్లెడ పడుతున్న క్షేత్ర స్థాయి నాయకులు

అసెంబ్లీ ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాజకీయ పార్టీలన్నీ ప్రజాక్షేత్రంలోకి దూకాయి. తమ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు నేతలు తహతహలాడుతున్నారు. ఆయా పార్టీలకు అభ్యర్థులు ఖరారు కావటంతో ప్రచారం జోరందుకుంటోంది. ప్రజా ఆశీర్వాద సభలను నిర్వహిస్తున్నారు. ఎన్నికల ఎత్తులు, పొత్తులు, 'గోడ దూకుడు' లాంటి అంశాలు ఆసక్తికరంగా మారాయి. ప్రత్యర్థి పార్టీ నుంచి తమ పార్టీలో చేర్పించుకొనే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ద్వితీయ శ్రేణి నేతలపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఇబ్రహీంపట్నంలో పాత ప్రత్యర్థులే పోటీ పడుతున్నారు. ఇప్పటికే ప్రాతినిధ్యం వహించిన వారు మళ్లీ పీఠం ఎక్కేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి ప్రయత్నాలు చేస్తుండగా, ఈ సారి ఓడించి తీరతామని మల్‌రెడ్డి రంగారెడ్డి సవాల్ విసురుతున్నారు. ఇక కొత్తగా బీజేపీ అభ్యర్థి పరిచయం చేసుకోవాల్సి వస్తుంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

2లో...



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, కాంగ్రెస్ హయాంలోనే పేదలందరికి న్యాయం జరిగిందని ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూర్, వెంకటొరెడ్డిపల్లి, ఉప్పరిగడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పేదవారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమన్యాయం జరుగుతుందని తెలిపారు. పదేండ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని, మిగతా ప్రజలంతా రోడ్డు పాలయ్యారని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడిపే బీఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మకూడదని అన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని ఎవరికి భయపడాల్సిన పని లేదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్‌లో కుటింబ పాలన కొనసాగుతుందని, కుటుంబ పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, కొత్తూరు మండలాధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, ఫరూఖ్‌నగర్ మండలాధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, శంకర్ నాయక్, భాను నాయక్, రమేష్ నాయక్, ఆంజనేయులు, శేఖర్ గుప్తా, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



గులాబీ పాలనపై ప్రజల అసంతృప్తి

- మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-యాచారం

గులాబీ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలం అసంతృప్తికి లోనయ్యారని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం యాచారం మండల పరిధిలోని సింగారంలో బీఆర్ఎస్, టీడీపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారికి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో ఏ వర్గం ప్రజలు తృప్తిగా లేరని తెలిపారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్‌కు అధికారమివ్వాలని చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పేదవాడికి ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, ఆ వర్గం వారంతా నిరాశకు గురయ్యారని చెప్పారు. ఇప్పటి నుంచే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లచ్చిరాం, సోహెబ్, చితారి, సంజీవ, వివిధ పార్టీల నుండి చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

కుల మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బీజేపీ





- ఎంఐఎం పార్టీకి బీజేపీ, బీఆర్ఎస్ ఏటీఎం లాంటివి
- లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్న కేసీఆర్
- తెలంగాణలో ప్రజలకు, దోపిడీదారులకు జరుగుతున్న పోరాటం
- షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్‌ను అధిక మెజారిటీతో గెలిపించండి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

నవతెలంగాణ-షాద్‌నగర్

కుల మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శలు చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. షాద్‌నగర్‌కు వచ్చిన రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ భారతీయులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తే, కాంగ్రెస్ దేశాన్ని ఏకం చేస్తూ ప్రజలను ప్రేమను పంచుతుందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటే అని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ఏ చట్టం చేసిన బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎంఐఎం పార్టీకే ఏటీఎం లాంటివారని తెలిపారు. వారు ఇచ్చే ఏటీఎం కార్డుతో వీరు ఇతర రాష్ట్రాల్లో పోటీ చేస్తు ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ప్రజలకు దోపిడీదారులకు మధ్య జరిగే యుద్ధమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని, పోడు భూములు, మద్యం, ఇసుక దందాలను తమ చేతిలోకి తీసుకొని రాష్ట్రాన్ని శాశిస్తున్నారని అన్నారు. తెలంగాణలో

మిగతా 2లో.



కుల మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బీజేపీ

(మొదటిపేజీతరువాయి)

లక్షల మందికి ఇండ్లు లేవని వారందరికీ ఐదు లక్షల రూపాయల నగదును అందించి సొంతింటి కల నెరవేరుస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ నాయకులు ఓబీసీని సీఎంను చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలింగ్ 2 శాతం లేని బీజేపీ నాయకులు ఓబీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తారో అర్థం కానీ అంశమని విమర్శించారు.కాంగ్రెస్ మద్దతుతో ఇస్రో సంస్థను బలోపేతం చేస్తూ వచ్చామని కానీ నరేంద్ర మోడీ నేనే చేశామని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రణరంగంలో అడుగుపెట్టగానే బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు వణుకు పుట్టిందన్నారు. నరేంద్రమోడీ తనపై 24 కేసు పెట్టారని, ఇంకెన్ని కేసులు పెట్టిన నేను భయపడే వాని కాదని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్, బీజేపీలతో పోరాటం కొనసాగుతునే ఉంటుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటిగా ఓబీసీ కులగణన చేపడుతామని తెలిపారు. చెప్పి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం దోచుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. రాహుల్‌గాంధీ వెంట టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ శాసన సభ పక్షనేత మల్లు బట్టివిక్రమార్క, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మానిక్ రావు ఠాక్రే పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మల్లురవి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, జడ్పీటిసిలు వెంకట్ రాంరెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డి నాయకులు బాబర్ అలికఖం, జమత్ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కొత్తూర్ మండల అధ్యక్షులు హరనాథ్ రెడ్డి, కొందుర్గ మండల అధ్యక్షులు కష్ణ రెడ్డి చౌదరీ గూడ మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 6,7వ డివిజన్‌ల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అధ్యక్షులు సురేష్‌గౌడ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజేంద్రనగర్‌లో ప్రకాష్ గౌడ్‌కు మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, సంతోష్ రాజ్‌రెడ్డి, మాలతి నాగరాజు, శ్రీలత, పద్మావతి పాపయ్య, సాగర్‌గౌడ్, ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

- రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి
- అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-గండిపేట్

అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభ్యర్థి నరేందర్‌ను కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ గడ్డమీద కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ అభివృద్ధి విషయంలో పూర్తిగా విస్మరించారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గున్నాల అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ, మాజీ సర్పంచ్ గంగయ్య, నాయకులు నరేందర్, యాదయ్య, బిక్షపతి, నరేందర్, సామి దాస్, రవీందర్, శ్రీనివాస్, ఉపేందర్, శ్రీధర్, కిరణ్, రవి, శంకర్ శ్రీధర్‌పాల్గొన్నారు.



పోరు.. జోరు



- రాత్రి సభలు, ర్యాలీలతో హీటెక్కుతున్న రాజకీయం
- ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు
- ఇబ్రహీంపట్నంలో పాత ప్రత్యర్థులే..
- ఇంకా తేరుకోని బీజేపీ అభ్యర్థి
- పార్టీల్లో చేరికల్లో మునిగి తేలుతున్న అభ్యర్థులు
- వ్యూహం ప్రతివ్యూహాల్లో నేతలు నిమగ్నం
- ఓటరు లిస్టులను జల్లెడ పడుతున్న క్షేత్ర స్థాయి నాయకులు

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబరు 30న జరగనుంది. అన్ని పార్టీలకంటే ముందుగానే బీఆర్ఎస్ ప్రకటించింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే టికెట్ కేటాయించారు. ఇక కాంగ్రెస్ కూడా తన అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి మల్‌రెడ్డి రంగారెడ్డి బరిలో దిగుతున్నారు. ఈ సారి గెలుస్తున్నామన్న సంకేతాలిస్తున్నారు. బీజేపీ నుంచి కొత్త ముఖాన్ని పరిచయం చేసుకుంటున్నారు. ఆయన స్వగ్రామం నియోజకవర్గమైనప్పటికీ అన్ని ప్రాంతాలకు పరిచయం లేని వ్యక్తి. దాంతో ఆయన కార్యకర్తలకు పరిచయం అయ్యే సరికే ఎన్నికల ఓటింగ్ గడువు దగ్గర పడుతుంది. ఇలా ఖరారైన అభ్యర్థులు ప్రజాక్షేత్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తమను గెలిపిస్తే ఏం చేస్తారో వివరిస్తున్నారు. పార్టీల మెనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వివరిస్తున్నారు.

ఎవరి వ్యూహాలు వారివి..

గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడు పర్యాయాలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థులను ఓడించారు. దీంతో ఈ సారి గెలుపు ఎవరిని వరిస్తుందో అనే ఉత్కంఠత నెలకొంది. అయితేపార్టీల పిరాయింపులను ఇరువురూ ప్రోత్సహిస్తున్నారు. ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. నిన్న ఒక పార్టీలో చేరిన వారు నేడు మరో పార్టీలోకి మారుతున్నారు. దాంతో అభ్యర్థులూ తలలు పట్టుకుంటున్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాత్రం రాత్రిళ్లు ప్రజా ఆశీర్వాద పేరుతో బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ కాలనీలు, బస్తీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇక మల్‌రెడ్డి రంగారెడ్డి మాత్రం ఇంకా అలకబూనిన నాయకులను కలుస్తూనే, పార్టీ చేరికలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇతర పార్టీలోని అసంతృప్తి నేతలను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వడమే కాకుండా, వారిని పార్టీలో చేర్చుకుంటున్నారు. దాంతో రాజకీయం వేడెక్కుతుంది.

అందరూ 9తేదీన్నే నామినేషన్లు..

ఇదీలా అంటే అందరూ ఈ నెల తొమ్మిదవ తేదీనే నామినేషన్లు వేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత ఈ నెల 3 నుంచి నామినేషన్ల స్వీకరణకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతోంది. కానీ బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాత్రం ఈ నెల 9న నామినేషన్ వేయనున్నట్లు కార్యకర్తలు చెబుతున్నారు. చివరి రోజేఅధిక నామినేషన్లు వచ్చే అవకాశాలుండటంతో అధికారులు కూడా ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అంజన్న హయాంలోనే షాద్‌నగర్ అభివృద్ధి

- కొత్తూరు మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి అంజన్న హయాంలోనే జరిగిందని కొత్తూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రం ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకొని ఓటు వేయాలని అన్నారు. 10 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నూతనంగా ఏర్పడిన కొత్తూరు మున్సిపాలిటీకి నిధులు వరదలా వచ్చాయని అన్నారు. అభివృద్ధి అలాగే కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్‌కు ఓటేసి అంజయ్య యాదవ్‌ను ఎమ్మెల్యేగా మరొకసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను



ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి పదేండ్లు వెనకకు పోతుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, కమ్మరి జనార్దన్ చారి, బ్యాగరి యాదయ్య, కర్రోళ్ల లక్ష్మయ్య, జోగు బాలరాజ్, జంగ గళ్ళ శివకుమార్, ఆంజనేయులు గౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను మెనిఫెస్టోలో పెట్టాలి

- కేవీపీఎస్ జిల్లా నాయకులు వీరేశం
- ఇబ్రహీంపట్నంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు ఏర్పుల వీరేశం అన్నారు. డిసెంబర్ 4న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా అడ్డుకోవాలన్నారు. తద్వారా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని చెప్పారు. దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వాలు దాడులు దౌర్జన్యాలకు తెగబడుతుందని చెప్పారు. పెత్తందారులకు, మతోన్మాదులకు కొమ్ముగాస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ బహుళ జాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు కల్పించడం లేదన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లోని అసైన్మెంట్ భూములన్ని



కేంద్రీకరించి లాక్కున్నారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తుందన్నారు. తెలంగాణలో దళితులకు మూడెకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సును, మంత్రి కోనే రంగారావు కమిటీ భూసిపార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం వెనకాడుగు వేస్తుందన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఇందులో భాగంగానే సంతకాల సేకరణ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కేవీపీఎస్ మున్సిపల్ నాయకులు మల్లెల దశరథ, మల్లెల నరసింహ, దంచుక నరసింహ, హంసమ్మ, లలిత, సునంద, జయమ్మలకు మల్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే





- మండలంలో నేటికీ కాంగ్రెస్ చేసిన అభివృద్ధే
- 6 పథకాలతో ప్రజల సంక్షేమం
- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు, బుధవారం మండలంలోని పట్లూర్, ఘనపూర్, జంషెడ్పూర్, రామాపూర్, కట్టెపడ్ తాండ, వీర్లపల్లి,కోట్ మర్పల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు ఆసక్తి చూపుతు కాంగ్రెస్ వైపు మల్లు తున్నారన్నారు. 10 ఏండ్లుగా ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల విసిగి పోయారన్నారు. మండలంలో నేటికీ తాను ఎంపీపీగా మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్దె తప్ప కొత్తగా చేసింది ఏమీ లేదన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అందరి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మండల అధ్యక్షుడు రవీందర్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, శంకరయ్య గౌడ్, నర్సింలు,సుభాష్ యాదవ్, కొండల్ రెడ్డి, రామేశ్వర్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైనందున ఆ ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వసనీయత కోల్పోయారన్నారు. పట్లూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు,గ్రామాల్లో ప్రజలు పాల్గొని ఉత్సాహంగా డాన్సులు చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, రఫీ, రాచన్న, కృష్ణారెడ్డి, గణేష్ ఫస్సి, దివాకర్, శివ, రాకేష్, సాయికుమార్, సంగన్న, రాజు, శేఖర్ యాదవ్, పాండు నాయక్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

చల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ స్థలానికి శంకుస్థాపన

- ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండలంలోని చెల్లపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ అందరి వాడు కొందరి వాడు కాదన్నారు. ఈ రోజూ మన అందరం కలిసి మేలిసి ఉన్నామంటే దానికి కారణం అంబేద్కర్ అన్నారు. ఓటు హక్కును కలిపించింది అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్ట మ్మ, బాల్ రాజ్, రైతు సమన్వాయ జిల్లా మెంబర్ మల్లేష్, మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ జడ్పీటీసీ పకిరప్ప, ఉప్ప సర్పంచ్ హన్మప్ప, దౌల్తాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్ బాబు, కె. శ్యామప్ప, మాజీ వార్డ్ మెంబర్ శ్యామప్ప, వార్డ్ మెంబర్స్ సుంకరి శ్రీనివాస్, మొగులప్ప, ఎం రాఘవేందర్, మలా వెంకటప్ప, కె. నర్సింలు, మచ్చ పకిరప్ప, గుమ్మి రాములు, మచ్చ సాయిలు, శివాని మహిపాల్ ,పకిరప్ప తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE COMMISSIONER FOR EMPLOYEES COMPENSATION AND DEPUTY COMMISSIONER OF LABOUR AT WARANGAL
E.C. NO. 3 OF 2015

Between:
Kommurajula Sharada and another ...Petitioners
And
SLNS Engineering & Constructions ...Respondents

NOTICE

To,
SLNS Engineering & Constructions, Plot No. 105, H. No. 8-65-116/1, Venkata Ramana Colony, Vanasthali puram, Ranga Reddy District.

Take notice that the above E.C. is posted for your appearance. Therefore you are hereby informed to attend before the Honble Deputy Commissioner of Labour on 24-11-2023 at 3.00 P.M. personally or through an Advocate failing which the matter will be decided exparte.

Hence this notice.

E. RAJASHEKAR REDDY
ADVOCATE
H.No.2-5-531/3, I Floor,
Road No.4,Sri Ganesh Residency,
Venkateshwara Colony,
Behind District Court Complex,
Subedari, Hanamkonda, Warangal

IN THE COURT OF THE IV ADJ.IV ADDL.MSJ-CUM-1-ADDL.FAMILY COURT
LB NAGAR - RANGAREDDY DISTRICT
O.S.NO.96/2023

Between :
KOTHOLLA ANJAIAH ....Plaintiffs
AND
GUPTHA FARMS & OTHERS .....Defendants

Notice of Suit summons to Defendant

GUDURU JYOTHI W/O RAMESH, R/o : H.No.3-14, Madharam Village, Parigi Mandal, Rangareddy District.

The Defendant No.9, may please take notice that the Civil Suit Bearing O.S.No.96/2023 Stands posted on the file of the Hon'ble THE IV ADJ.IV Addl.MSJ-CUM-1-Addl. Family Court, LB Nagar - Rangareddy District. on 04/12/2023 at 10.30 A.M. for your appearance in person or through Counsel failing which the matter shall proceed Ex-parte.

//BY COURT ORDER//
GOUNDLA VENKAT
VOGGU BALAPRASAD
E.RAJANARASIMHA
COUNCIL OF ADVOCATES
Shadnagar, Rangareddy Dist.
Cell No. 9951066998, 9000949170

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT, AT : IBRAHIMPATNAM
O.S.NO.130 OF 2017

Between :
Jagili Yadaiah & another ...Plaintiff
AND
All Concerned

Sir,

Please take Notice that, the Plaintiffs have filed the above suit against the All concerned, for the relief of Declaration, the Plaintiff in respect of the Suit Schedule property land bearing Sy.No.227 admeasuring Ac.2.00 gts, it is equal into (0.31 Hectors) bearing bearing H.No.3-14,Situated at Kappapahad Village, Ibrahim patnam Mandal, Rangareddy District.

Hence, you have to appear before the Hon'ble Principal Junior Civil Judge, Ibrahimpatnam village and mandal, Ranga Reddy District. At.Ibrahimpatnam, on 15-11-2023, at 10.30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
MANDA MAHENDER,
ADVOCATE
Opp. Ram reddy Hospital,
Ibrahimpatnam, R.R.District.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: AMANGAL
OS No.147/ 2023

BETWEEN:
Vidyala@Vadiyala Ananad and others ...Plaintiffs
AND
1. The Thasildar Amangal, Mandal Office Amangal
2. ALL CONSERNED ...Defendants

To,
All Concern:

Please take Notice that above named Plaintiffs are filed Suit for Declaration of legal heirs to declare that the Plaintiffs are the only Legal heirs of the deceased Late Vidyala @ Vadiyala Narsamma. The said Late Vidyala@Vadiyala Narsamma died on 11.02.2003 leaving behind Plaintiff No.1 to 3 as his class-I legal heirs, in respect of the estate i.e., the House bearing H.No.8-46 to an extent 200 Sq.Yards, Amangal Twon and Mandal, Ranga reddy District. And she has LIC Policy No.646376389 from herein after the above property ,for brevity, would be refferred to as suit schedule property, ,hereinafter called the suit schedule property. The above Suit is posted to 07-11-2023 for your appearance. Any persons intend to oppose either in person or through a pleader with your defense if any at 10-30 A.M. on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard and determined ex-party.

//BY ORDER OF THE HON'BLE, COURT//
A.SEKHAR,
BA,LLB
ADVOCATE

విద్యుద్ఘాతానికి గురై కార్మికుడు మృతి



నవతెలంగాణ-శంషాబాద్

విద్యుద్ఘాతానికి గురై కార్మికుడు మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్టేషన్‌హౌస్ ఆఫీసర్ ఏ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌లోని దర్భాంగ మండలానికి చెందిన పంకజ్ కుమార్ సింగ్ (38) బతుకుదెరువు నిమిత్తం మండల పరిధిలోని గచ్చి బౌలి తండాకు వచ్చి జీవిస్తున్నారు. ఇతను ఈనెల 30న మదనపల్లి పాత తండా గ్రామంలో పని చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై తీవ్రగాయా ల పాలయ్యాడు. దీంతో అతని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స ఉండగా పరిస్థితి విషమించి మృతి చెందా డు. విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-శంషాబాద్

వ్యక్తి కనబడకుండా పోయిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన కొర్ర రవి (45) సంవత్సరం కాలంగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతున్నాడు. ఇతను క్రమం తప్పకుండా మందులు వాడుతూ ఇంటి వద్దనే ఉండేవాడు. ఈనెల 30వ తేదీన అనుకోకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. దీంతో కంగారు పడిన అతని కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల బంధువుల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పసివాడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

- పట్టణ సీఐ టంగుటూరి శ్రీనుకు అభినందనలు

నవతెలంగాణ- వికారాబాద్ కలెక్టరేట్





బుధవారం టేకు దుర్గమ్మ భర్త దుర్గేష్ (23) కులం బుడిగ జంగం నివాసం గరీబ్‌నగర్, వికారాబాద్ సొంత గ్రామం బీదర్, కర్ణాటక వీరిది. గరీబ్‌నగర్‌లో రూమ్ కిరాయికి తీసుకొని 15 రోజుల నుండి నివసిస్తుంది. మంగళవారం ఫిర్యాదురాలు చిన్న కొడుకు ఈశ్వర్ 14 నెలలు బాబును ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసుకొని తీసుకపోయినారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే ఇన్‌స్పెక్టర్ శీను 2 పోలీసు బృందాలను ఏర్పాటు చేసి బాబు ఆచూకీ గుర్తించి వెతకగా బాబును తన ఫిర్యాది ఇంటి పక్కకు కిరాయికి ఉండే ముకురం గణేష్ అనే వ్యక్తి దర్యాప్తులో తేలింది. వ్యక్తి బాబును కిడ్నాప్ చేసి తన సొంత అక్క వద్ద షాద్‌నగర్ చింతగూడ వద్ద పెట్టాడు. పోలీసులు గణేష్‌ను అదుపులోకి తీసుకొని ఆ బాబును తల్లికి అప్పగించారు. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసుల తెలిపారు. సీఐ, పోలీసు బృందాన్ని అభినందించారు

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



- సర్పంచ్ వెంకటేష్ యాదవ్

నవతెలంగాణ-కోట్‌పల్లి

అభివృద్ధిని చూసి ఓటు వేయండి అని సర్పంచ్ వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బార్వాద్‌లో బీఆర్ఎస్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుందని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంగారెడ్డి, వార్డు మెంబర్ నాగిరెడ్డి, షాకీర్, నాయకులు మహేందర్ రెడ్డి, గౌరీశంకర్, నరేందర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, పెంటయ్య, శ్రీకాంత్, విజయ్ కుమార్, రవి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, భీమయ్య, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం, నాయకులు తదితరులున్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

గురువారం | నవంబర్ 02 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే గెలుపునకు నాంది



నవతెలంగాణ-యాచారం

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే మంచిరెడ్డి గెలుపునకు నాందిగా నిలుస్తాయని మాజీ సర్పంచ్ శోభారాములు అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలంతా ఆలోచించి, కారు గుర్తుకే ఓటేయాలన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ యాదయ్యగౌడ్, పాలకూర్ల లక్ష్మీపతిగౌడ్, గండికోట యాదయ్య, కాసాని రవి, మహేష్, బుచ్చిరెడ్డి, వెంకటేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, వై. ప్రకాశ్‌గుప్తా



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మహారాజ్‌పేటలోని బీఆర్ఎస్ పార్టీ నుంచి 25 మంది కాంగ్రెస్ మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, వై. ప్రకాశ్‌గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేకపోవడంతో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలంతా కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్‌లో చేరిన వారు మహారాజ్‌పేట్ వార్డు సభ్యులు బద్రి శ్రీకాంత్, దోసాడ రామచంద్రారెడ్డి, దోసాడ మాణిక్య రెడ్డి, గడ్డమీది రజనీకాంత్, చేవెళ్ల సురేష్, రమేష్, కురుమ యాదయ్య, మంగలి శివ, కమ్మరి శంకరయ్య, సాలె రామచందర్, బద్రి వెంకటేష్, బద్రి కిష్టయ్య, ఎన్ జంగయ్య ,భద్రి రామచందర్, తూర్పాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కుటుంబపాలనకు బుద్ధి చెప్పాలి

- లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం నిర్మిస్తే చేవెళ్ల నియోజకవర్గానికి చుక్క నీరు రాలేదు
- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్య తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన కుటుంబ పాలనకు ప్రజలు బుద్ధిచెప్పాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ దొరల తెలంగాణగా మారిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేవెళ్ల నియోజకవర్గంలో కుటుంబ పాలన చేస్తూ పరిపాలన, అభివద్ధి గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రంలో 90శాతం ప్రజలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం నిర్మిస్తే చేవెళ్ల నియోజకవర్గానికి చుక్క నీరు కూడా రాలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం ప్రాజెక్టు కూడా కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజా ధనం దుర్వినియోగం చేసిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మవద్దని కోరారు. హైదరాబాద్, బీజాపూర్ హైవే నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం భూసేకరణ చేసి, ఇవ్వ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్నికి రూ.6 లక్షల కోట్లు అప్పు చేయడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందన్నారు. ఈ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, భీమే, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు మాణయ్య మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, మల్లిఖార్జున్, విఠలయ్య ఆయా గ్రామాల శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, భూత్ కమిటీల సభ్యులు, తదితరులున్నారు.

అభివృద్ధి వైపు ప్రజలు

- చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య
- బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల సహకార సంఘం డైరక్టర్ నత్తి కృష్ణరెడ్డి, బీసీ యువనాయకులు గుత్తి మల్లేష్, చిన్నెంకి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు బీర్ల నర్సింలు, నాయకులు గుత్తి సుధాకర్, ఒగ్గు ప్రభాకర్, పల్గుట్ట బాలయ్య, ఒగ్గు కుమార్‌లతో పాటు కాంగ్రెస్‌కు చెందిన సుమారు 70 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తూ, ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ చైర్మెన్ కర్నె శివప్రసాద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, భీం రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, రామన్న గూడ గ్రామ సర్పంచ్ నడిమొళ్ల లావణ్యశంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజీరెడ్డి, దర్శన్, నాగార్జున రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోపాల్





నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షులు గోపాల్, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరు ఎరువగూడ గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒంటికీ మేని ఫెస్టో కరపత్రాలు పంచుతూ, కారు గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను అత్యంత భారీ మెజార్టీ గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. 70 ఏండ్ల పాలనలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టంగుటూరు గ్రామ సర్పంచ్ గోపాల్, ప్రభాకర్ రెడ్డి, గాజులగూడ రమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గులాబీని ఏ శక్తి అడ్డుకోలేదు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీని ఏ శక్తి అడ్డుకోలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం యాచారం మండల పరిధిలోని గున్ గల్ గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపు తథ్యమన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గం ముందుందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికీ అందాయని చెప్పారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపునకు సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏపీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ కాశమల్ల ఇందిరా, ఉప సర్పంచ్ కిరణ్ యాదవ్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా భీంభరత్ గెలవడం ఖాయం

- ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల గడ్డపై ఎమ్మెల్యేగా భీంభరత్ గెలుపొందడం ఖాయమని ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్లు మహాలక్ష్మి మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఎకరాకు ఏటా రూ. 15వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ. 12వేలు వరి ధాన్యానికి క్వింటల్‌కు రూ.500 బోనస్ చేయూత, నెలకు రూ. 4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్యబీమా, యువ వికాసం, కళాశాల విద్యార్థులకు రూ.5 లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, గృహాజ్యోతి, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు ప్రకటించినట్టు తెలిపారు. ఈ గ్యారంటీలే భీం భరత్‌ను గెలిపిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 111 జీవో ఎత్తివేస్తామని చేవెళ్ల ప్రాంత ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. అదేవిధంగా గతంలో టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి మారి కాంగ్రెస్ నుంచి బీఆర్ ఎస్‌లోకి మారిన ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే రత్నంను చేవెళ్ల ప్రాంత ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ భూములను అమ్ముకుని కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. అదే విధంగా చేవెళ్ల ప్రాంతంలో ఎమ్మెల్యే కాలె యాద య్య తన సొంత కుటుంబంలోనే నలుగురు పదువులు అనుభవిస్తున్నారనినీ, వారి కుటుంబ పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. పూటకోపార్టీ మార్చి బీజేపీ నుంచి పోటీ చేస్తే, ఆయనకు డిపాజిట్ కూడా రాదన్నారు.

కరెంటు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాచారం



మండల పరిధిలోని నందివనపర్తిలో కరెంటు ప్రమాద బాధితుడికి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ బుధవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కొన్ని రోజుల క్రితం విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా స్థంభంపై నుంచి జారిపడి గాయాలపాలైన ముచ్చర్ల రమేష్‌ను మాజీ సర్పంచ్ పరామర్శించారు. పేద ప్రజల సేవ చేయడమే తమ లక్ష్యమని రాజు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం జంగయ్య, నిట్టి బీరప్ప, మల్లెపల్లి ప్రభాకర్, ముచ్చర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకూ ప్రచారం



నవతెలంగాణ-కోట్‌పల్లి

తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డిని గెలుపుకోసం మండల కేంద్రంలో బీఆర్ఎస్ తరపున కారు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు బీఆర్ఎస్ మండల నాయకులు ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పతంగి పండు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ రూపురేఖలు మారుస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్
- సీఎం కేసీఆర్ పాలనలో మున్సిపాలిటీలు, జీపీలకు నిధులు లేవు
- అధ్వానంగా శంషాబాద్ అభివృద్ధి
- మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధి నమూనా అమలు



నవతెలంగాణ-శంషాబాద్

ఒక్కసారి అవకాశం ఇస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గం రూపురేఖలే మారుస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద షాపూర్ ఎస్వీ రెడ్డి గార్డెన్‌లో మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అవినీతి అక్రమ పాలన పోయి ప్రజా పరి పాలన వస్తుందన్నారు. ప్రజల మేలుకోరే కాంగ్రెస్ మేనిఫెస్టో 6 గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల మీద ఉందన్నారు. విద్య, వైద్యంలో తీవ్రంగా వెనుకబడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు పది పైసల బిల్ల కూడా ఇవ్వ కుండా టీడీల రూపంలో వచ్చే ఆదాయాన్ని సైతం ప్రభుత్వ ఖజానాకు మళ్ళించారన్నారు. దీంతో గ్రామాల్లో రోడ్డు వీధి దీపాలు ఇతర సదుపాయాలు లేక అధ్వానంగా తయారయ్యాయన్నారు. ఎమ్మెల్యే ఎంపీ వందల కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నా వాస్తవం లేదన్నారు. మణికొండ మున్సి పాలిటీ చైర్మన్‌గా తాను 4 ఏండ్లలో రూ.175 కోట్లతో అభివృద్ధి పనులు చేశానన్నారు. రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు మంత్రి కేటీ ఆర్ చేతుల మీదుగా అందుకున్న చరిత్ర తనకు ఉందన్నారు. వార్డు మెంబర్ స్థాయి నుంచి సర్పంచిగా కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్‌గా వివిధ హెూదాలలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డానని తెలిపారు. తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు పుప్పాలగూడ గ్రామంలో హెూం మంత్రిగా ఉన్న సబితా రెడ్డి సహకారంతో 420 ప్లాట్లు పేద ప్రజలకు ఇప్పించారన్నారు. మణి కొండ నమూనా రాజేంద్రనగర్ నియోజకవర్గం మొత్తానికి అమలు చేస్తానని హామీ ఇచ్చారు. టీపీసీసీ ఎస్సిసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేంద్ర మాట్లాడుతూ.. కేసీఆర్ అరాచక పాలనను దించడానికి 25 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అతని అనుచరులు భూ కబ్జాలకు పాల్పడడం తప్ప ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుం టామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సి పల్ కాంగ్రెస్ అధ్యక్షులు పిఎస్ సంజయ్ యాదవ్ ఉపాధ్యక్షులు కోటేష్.గౌడ్, సానం శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ కే. లక్ష్మయ్య, ధనుంజయ, జిల్లా ఆనంద్ మై లారం సులోచన, శంషాద్దీన్, అక్రమ్‌ఖాన్ రాములు నాయక్, బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్, రాచమల్ల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'పైలట్' గెలుపునకు బీసీ సంఘం మద్దతు



- బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గెలుపునకు తాండూరు నియోజకవర్గం బీసీసంఘం పూర్తి మద్దతును తెలిపుతున్నట్టు సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని హిమాలయ హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ..బీసీల అభ్యున్నతి కోసం తాండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషి మరువలేనిదన్నారు. తాండూరులో బీసీల భవనం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. 2 ఎకరాల భూమిలో రూ. 2 కోట్లతో బీసీ భవనం ఏర్పాటు కానుందన్నారు. ఎమ్మెల్యే గెలుపుకునకు తమ మద్దతు ఉంటుందని నేటి నుండి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ షుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, తాండూర్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ నాయి కోడి జ్యోతి, తాండూర్ మండల్ బీసీ సంఘం అధ్యక్షులు బసంత్, యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్‌చారి, పెద్దమొల మండల బీసీ సంఘం అధ్యక్షులు శ్రావణ్, బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, రజక సంఘం జిల్లా కన్వీనర్ కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పరమేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఘాజీపూర్ వీరన్న, కుమ్మరి సంఘం నాయకులు శంకర్, రాజ్ పుత్ సంఘం నాయకులు బాలాజీ, అజిత్ బీసీ సంఘం మహిళా నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టండి

- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి

నవతెలంగాణ-దోమ

సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టండని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి భార్య ప్రతిమా రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాదాపుర్‌లో ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ..మరోసారి సంక్షేమ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌ను నమ్మితే మరో సారి మోసపోక తప్పదని, 6 గ్యారంటీలతో ఎవరికీ ఒరిగేదేమీ లేదన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింలు, గురుచరణ్, ప్రకాష్‌రెడ్డి, దస్తయ్య, బాలయ్య, నర్సింలు, గురు గౌడ్, చెన్నయ్య, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



'మళ్ళీ బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ బి.బ్లాక్‌లో కాలనీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. శ్రీరామ్‌నగర్ బీ.బ్లాక్ కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి స్థాయి మద్దతు గాంధీకే ఉంటుందని వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. గాంధీ మాట్లాడుతూ..తనపై నమ్మకముంచి బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రకటించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు విరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు క్రాంతి, జగన్ మోహన్ రావు, తిరుపతి యాదవ్, రవి శంకర్, కార్తీక్, గోపాల్ యాదవ్, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధసంఘాల ప్రతినిధులున్నారు.

'పైలెట్ 'కు మద్దతు తెలిపిన విశ్వకర్మలు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని విశ్వకర్మలు బుధవారం గాజీపూర్ మాజీ సర్పంచ్, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో సమావేశమయ్యారు. విశ్వకర్మలకు అన్ని విధాలుగా సహకరించాలని, బీసీబంధు నియోజకవర్గంలోని అన్ని కుటుంబాలకూ వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. విశ్వకర్మలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విడతల వారిగా అన్ని కుటుంబాలకూ బీసీ బంధు వస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గద్దె వీణా శ్రీనివాస్‌చారిని ఎమ్మెల్యే సమక్షంలో విశ్వకర్మలు సన్మానించారు. కార్యక్రమంలో తిప్పన్నచారి, నర్సింలు, రవీం దర్, ప్రభాకర్, వెంకటేశం, విష్ణు, కృష్ణచారి, బ్రహ్మయ్యచారి, రఘుచారి, సుబ్బన్న, సంగమేశ్వర్, సంజీవ్‌చారి, మనోహర్, జగదీశ్వర్ విశ్వకర్మలు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలి'



నవతెలంగాణ-కుల్కచర్ల

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలందరూ కాంగ్రెస్‌ను గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ బీ.అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండలం గోరిగడ్డ తండా, చిన్న రామయ్య తండా, అనంతసాగర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ గెలుపునకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ వస్తే అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూరుతుందన్నారు. గ్రామ గ్రామానా కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని పరిగి నియోజకవర్గంలో టిఆర్ ఆర్ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం ముదిరాజ్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ ఆనంద్, అంతారం సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మండల నాయకులతో ఏస్జీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వంద ఓట్ల ఇన్‌చార్జిల సమావేశంలో ఎన్నికల కోసం ముఖాముఖీ చర్చ నిర్వహించి వారికి ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లా డుతూ..ప్రతీ ఇంటికి బీఆర్ఎస్ సంక్షేమపథకాలు తెలపాన్నారు. జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి మాట్లాడుతూ..మండలంలో ఎన్ని సమస్యలున్నా పరిష్క రిస్తామన్నారు. సర్పంచుల సంఘం అద్యక్షులు కె.రాజిరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకం అందని ఇళ్లు లేదన్నారు. వైస్ ఎంపీపీ మల్లేశం, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌చారిలు మాట్లాడుతూ.. పరిగి గడ్డపై గు లాబీ జెండా ఎగురావేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ గౌడ్, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ ఖాజా పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు వంద ఓట్ల ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

భవనం మీద నుంచి కింద పడి తాపీ మేస్త్రి మృతి



నవతెలంగాణ-శంషాబాద్

భవనం మీద నుంచి ప్రమాదవశాత్తు కింద పడి తాపీ మేస్త్రి దుర్మరణం చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర చెందిన మహేష్ తిలక్ చందు నందీశ్వర్(38) అతనితోపాటు ధీరజ్ రాజేంద్ర జన్బంద్ అశ్విన్ అనే వ్యక్తులు పెద్ద గోల్కొండ గ్రామంలో రాజు అనే వ్యక్తి మేస్త్రి వద్ద కూలి పని చేసుకుని జీవిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు చిన్న గోల్కొండ గ్రామంలో రామగల సత్తయ్య ఇంటి వద్ద పని ఉందని అక్కడ రాత్రి ఆ ముగ్గురు వ్యక్తులు వచ్చి పడుకున్నారు. మధ్య రాత్రి రెండున్నర గంటల సమయంలో మహేష్ అనే వ్యక్తి నిద్ర లేచి నిద్రమత్తు లో భవనంపై ప్రహరి గోడ కొంత భాగం ఖాళీగా వదిలేసిన విషయం గమనించలేదు. దీంతో అతను ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కింద పడి తీవ్ర గాయాలతో రక్త స్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.4 లక్షల నగదు పట్టివేత

- రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్తే సీజ్
- దోమ ఎస్ఐ రవిగౌడ్

నవతెలంగాణ-దోమ



పోలీసుల తనిఖీలో భాగంగా బుధవారం ద్విచక్ర వాహనదారుడి దగ్గర రూ.4 లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన దోమ మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో చోటుచేసుకొంది. దోమ ఎస్ఐ రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మోత్కూర్ గ్రామానికి చెందిన మదస్ మైపాల్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు మహిళలతో దోమ నుండి స్వగ్రామం మోత్కూర్ కి వెళు తున్నాడు. పోలీసులకు అనుమానం రావడంతో పాలేపల్లి దగ్గర ద్విచక్ర వాహనం తనిఖీ చేయగా ఇద్దరి మహిళల నుండి రెండు, రెండు లక్షల చొప్పున 4 లక్షల రూపాయలు నగదును పట్టుకున్నారు. రూ. 4 లక్షలను స్వాధీనం చేసుకున్నారని దోమ ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. ఎలాంటి అనుమతులూ లేకుండా రూ.50 వేలకు మించి నగదును తీసుకువెళ్తే సిజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భీంరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు గడ్డ గులాబీ అడ్డ





- తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్‌రూరల్

తాండూరు గడ్డ గులాబీ అడ్డ అని తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం కొత్లాపూర్ మల్కాపూర్, సంగం కాలన్, కోటబాస్‌పల్లి. ఐనెల్లి, గుంత బాసుపల్లి, మిట్టబాస్‌పల్లి, జినుగుర్తి, జినుగుర్తి తండా, గుండ్ల మడుగు తండా, సంకిరెడ్డిపల్లి, సంకిరెడ్డిపల్లి తండా, ఉదండాపూర్, మైసమ్మగడ్డ తండా, గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండూరు అభివృద్ధి కోసం 2 ఏండ్లలోనే రూ.16 వేల కోట్ల రూ.80 లక్షలు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్, జడ్పీటీసీ మంజుల వెంకటేశం, వాయిస్ ఎంపీపీ స్వరూప వెంకట్ రామ్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్, రామలింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ సందీప్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషుద్దీన్, బీసీ సంఘం మండలాధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్, చెంగేస్పూర్ హనుమాన్ దేవాలయ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, గౌతపూర్ సర్పంచ్ రాజప్ప గౌడ్, సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షులు రాములు, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు హాసన్, సర్పంచులు పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి తదితరులున్నారు.

బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేందుకు జనం సిద్ధం





- డీసీసీబీ చైర్మన్ బి.మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-యాలాల

బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్, తాండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. యాలాల మండలంలోని జుంటిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షులు మేడికొండ నర్సింహారెడ్డి అధ్యక్షతన ఎన్నికల శంఖారావాన్ని సీనియర్ నాయకులతో కలిసి పూరించారు. జుంటిపల్లి, పగిడిపల్లి, రేళ్ళగడ్డ తండా, అక్కంపల్లి, చెన్నారం, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, గిరిజాపూర్, దౌలాపూర్, లక్ష్మీనారాయణపూర్ గ్రామాల్లో ర్యాలీ, డప్పు దరువులతో, బాణసంచా కాల్చి, టపాకాయలు పేల్చి, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే 6 గ్యారంటీ స్కీమ్‌ల దస్త్రంపై తొలి సంతకం పెట్టనున్నట్లు తెలిపారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేయనున్నట్టు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతల మేలును కోరి నిర్మించిన కోటిపల్లి, జుంటిపల్లి, అల్లాపూర్, ప్రాజెక్టులకు మరమ్మతులు చేయలేని అసమర్థ బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆరోపించారు. కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ప్రముఖ వైద్యులు సంపత్ కుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎం రాకేష్, ఎంపీటీసీ సభ్యులు గరివప్ప, మాణిక్యమ్మ, డి రాములు, మండల మాజీ అధ్యక్షులు భీమయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి
- నియోజకవర్గ ఇన్‌చార్జీ తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

మండలం చిన్న నందిగామ, ఖాజామ్మద్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. చిన్న నందిగామ గ్రామంలో దత్తు స్వామి ఆధ్వర్యంలో చేరారు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి రేవం త్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతా డని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఇన్ని పనులు చేసుకున్నాము, ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా అభివృద్ధి అవుతుందో ఆలోచించాలన్నారు. కేసీఆర్ ముఖ్యమం త్రి కావడంతో గజ్వేల్, సిరిసిల్ల , సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందాయన్నారు. నరేందర్ రెడ్డి ఎన్నిసార్లు ఎమ్మెల్యే అయిన ముఖ్యమంత్రి కాలేడన్నారు. ఎన్ని సార్లు నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే అయినా కోడంగల్‌కు లాభం లేదన్నారు, గ్రామ గ్రామం తీర్మానం చేసుకొని నరేందర్ రెడ్డికి డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందరం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండి యూసుఫ్, గోడాల రాంరెడ్డి, ఏనుగుల భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, దత్తు స్వామి, అబ్దులప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి



- వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్‌రాజ్

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం, బూత్ కమిటీ, ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం తుర్కయంజాల్ పరిధిలోని మన్నెగూడలోని బీఎమ్ఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల మున్సిపాలిటీల నాయకులు ప్రతి బూత్ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యనాయకులు, అభిమానులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళు ,అన్ని అనుబంధ కామిటీ ల నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

తాండూరు మండలం సర్వేసభ్య సమావేశం వాయిదా

- ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండల సర్వే సభ్య సమావేశం కోరం లేనందున వాయిదా వేశారిని తాండూరు ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్ తెలిపారు.

ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలుపు ఖాయం

- సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్
- కొత్తపల్లిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-యాచారం

ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో 100 మంది బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ గెలుపునకు నాందిగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందుతున్నాయని వివరించారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని తెలిపారు. నియోజకవర్గంలో గులాబీ జెండా అత్యధిక మెజార్టీ సాధిస్తుందని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, శివ, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, మణికంఠ చారి, కార్యకర్తలు తదితరులున్నారు.

ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని అయ్యావారిగూడ గ్రామంలోని ఆలయంలో మళ్లీ ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలవాలని బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి, కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో గురించి గడపగడపకు కరపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ విభాగం మండలాధ్యక్షులు మండలి గోపాల్, పార్టీ నాయకులు బాణావత్ రాజు నాయక్, సభావాత్ కిషన్, నక్క మహేందర్, నక్క వెంకటేష్, రామకృష్ణ, సభావత్తు వినోద్, పాండు, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇద్దాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్

నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇద్దామని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ, లింగారెడ్డిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్ నగర్, కక్కులూర్, కేసారం గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షులు కావలి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి కానుకగా ఇద్దామన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న భీంభారత్

కాంగ్రెస్ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, అన్ని సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రైతులకు ఒకేసారి రూ.లక్షా రుణమాఫీని చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ధరణి పేరుతో పేద ప్రజల భూములను లాక్కొని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, ఒకే ఇంట్లో ఇద్దరు అర్హులున్నా, ఆ ఇద్దరికీ కూడా పింఛన్లు అందజేస్తామని హామీనిచ్చారు. ఓటర్లు అందరూ చేయి గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పని చేసి, చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, సీనియర్ నాయకులు రవీందర్, అక్తర్ పాష, రషీద్‌పటేల్, పెంటారెడ్డి, మాజీ సర్పంచులు చెన్నయ్య, యాదగిరి, బుచ్చయ్య, సత్యనారాయణ, రవీందర్ నాయక్, ముక్కు రవి, నాయకులు వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింహులు, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, విజయారెడ్డి, భాస్కర్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మను ముచ్చటగా మూడవసారి గెలిపించాలి

- మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి
- అన్నోజిగూడలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కందుకూరు

సబితమ్మను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి ప్రజలను కోరారు. బుధ వారం కందుకూరు మండల అన్నోజిగూడ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మను గెలిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అన్నోజి గూడ గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ, బీటీ రోడ్లు, నిర్మించినట్టు తెలిపారు. అంతేకాకుండా మహేశ్వరం నియోజకవర్గంలో ఎనలేని



అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మెన్ ర్యాపాకుల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకి దశరథ, ఎంపీటీసీ కాకీ రాములు, దేశం కృష్ణారెడ్డి, మాజీ డైరెక్టర్ పారిజాతం, హనుమంత రెడ్డి, సుదర్శన్ రెడ్డి, డాక్టర్ జంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలి

- చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి, చెవెళ్ల ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండలంలోని జాలగూడ, అల్లవాడ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, భీంరెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, రామన్న గూడ గ్రామ సర్పంచ్ నడిమొళ్ల లావణ్యశంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, నాగార్జున రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- గడపగడపకు ప్రచారం



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గంలోని ఓటర్లు అందరూ సబితమ్మకు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండల గర్మీయగూడా గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించి ఇంటింటికీ తిరుగుతూ సబితమ్మను గెలిపించాలని ప్రచారం చేశారు. లేమూరు గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహేశ్వర నియోజకవర్గం బీఆర్ఎస్ అడ్డ అని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కోట్ల నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనీ, వారి మాటలను ప్రజలు ఎవ్వరూ నమ్మరని తెలిపారు. మరోసారి సబితమ్మకు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఈరలపల్లి భూపాల్‌రెడ్డి, భూసార మెమోనీ రాము, కందుకూరు సహకార సంఘం వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, నాయకులు మేఘనాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రెసిడెంట్ చిర్ర సాయిలు, ఎంపీటీసీల ఫోరం ప్రెసిడెంట్ సురసాని రాజశేఖర్ రెడ్డి, లేమూరు ఎంపీటీసీ మంచాల యాదయ్య, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గుయ్యాని సామయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు బొక్క దీక్షిత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్, ఉప సర్పంచ్‌లు కొండల్‌రెడ్డి, అదిఫ్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, ఐనవోలు మహేందర్ రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, గుల్వి జైపాల్, మల్లేష్, లిక్కి జంగారెడ్డి, గుల్వి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సూరసాని శ్రీకాంత్ రెడ్డి, గడ్డగూటి యాదయ్య , రహీమ్ తలసాని సురేందర్ రెడ్డి, సూరసాని నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటి పథకాలు అమలు చేస్తాం

- చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి సతీమణి పామేనా జ్యోతి భీంభరత్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు కావాలంటే చేతి గుర్తుకు ఓటేయండి అని చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి సతీమణి పామేనా జ్యోతి భీంభరత్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు పథకాలను మహిళలకు వివరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2 వేల పింఛన్ ఇస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్ ఇస్తుం దనీ, అంతేకాకుండా ప్రతి మహిళకు నెలకు రూ. 2,500లు అందజేస్తామన్నారు. మహిళలందరూ ఆరు గ్యారంటి పథకాలను దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెస్ చేయ్యి గుర్తుకే ఓటు వేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్







అధికారంలోకి వస్తే, కేవలం పది రోజుల్లో రూ.రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయనున్నట్టు రాహుల్ గాంధీ ప్రకటించారని వెల్లడించారు. రైతులందరూ రుణమాఫీని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. అంతేకాకుండా చేవెళ్ల నియోజక వర్గాన్ని అన్ని విధాన అభివృద్ధి చేసి, తాగునీటి, విద్యా సంస్థలు, పరిశ్రమలు రావాలన్నా, పేదల అభివృద్ధిని కోరుకునే పామేనా బీంభరత్‌ను అన్ని వర్గాల ప్రజలు యువకులు, ముఖ్యంగా మహిళలు రైతులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింహ యాదవ్, కృష్ణ, ఒల్లమయ్య, యాదయ్య మల్లేష్, శ్రీనివాస్, శేఖర్, ఉమేష్, గురువు, లక్ష్మణ్, రాఘవేందర్, సునీల్, మహిళలు తదితరులు ఉన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

- పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి , గోనే ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ, కమ్మేట తదితర గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పని చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు.అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్ పాల్గొన్నారు.

యువతీ, యువకులు

క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

- అర్జున అవార్డు గ్రహీత వెధిరే రవికాంత్ రెడ్డి
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కందుకూరు

యువతి, యువకులు క్రీడల పోటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అర్జున అవార్డు గ్రహీత వెధిరే రవికాంత్ రెడ్డి అన్నారు. కందుకూరు మండల రాచులూరు గ్రామంలో వెధిరే సీతారాంరెడ్డి స్మారక క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నెల రోజుల పాటు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ముగింపు క్రీడోత్సవ కార్యక్రమంలో మొత్తం 45 టీంలు పాల్గొన్నాయి. టోర్నమెంట్ పోటీలో మొదటి బహుమతి మన్నెగూడ టీంకు, రెండోవ బహుమతి పెద్దమ్మ తండాకు, క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి మిర్ఖాన్‌పేట టీంకు, రెండవ బహుమతి దెబ్బడగూడ టీం గెలుపొందాయి. మొదటి బహుమతి పొందిన టీమ్‌కు రూ. 50 వేలు, రెండోవ బహుమతి పొందిన టీంకు రూ.30 వేల చెక్కు, మూడో బహుమతి పొందిన టీంకు రూ.20 వేల చెక్కు, నాలుగో బహుమతి పొందిన టీంకు రూ.10 వేల చెక్కులను జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల పోటీలో రాణించాలని యువతి, యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, నాయకులు గంప శేఖర్, జనార్ధన్, బీఆర్ఎస్ నియోజకవర్గం యువజన సంఘం నాయకులు తాళ్ళ కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్, పంచాయతీ సభ్యులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

నా బలం, బలగం నియోజకవర్గం ప్రజలే

- బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్ఎస్‌ను ఆదరించి అభివద్ధికి పట్టం కట్టాలని నా బలం, బలగం నియోజకవర్గం ప్రజలేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడకు చెందిన బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు బంటు రమేశ్ తన అనుచరులతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మంత్రికి బీఆర్ఎస్ నాయకులు అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది ఒక్క కేసీఆర్ మాత్రమే నని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్‌కు రూ.12 వందలకు ఇస్తే తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ. 4 వందలకే అందజే స్తామన్నారు. మహేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగాలంటే, తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో సబితమ్మ బలగాన్ని చూసి మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్షపార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నాయని వివ రించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని ఆదరించి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే మహిళలకు రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. శంషాబాద్ నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ. 8800 కోట్లతో మెట్రో నిర్మాణం చేపట్టి, మరో హైటెక్ సిటీగా ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్‌గౌడ్, రెడ్డిగల్ల సుమన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల రాజు నాయకులు పెంటమల్ల సురేశ్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- టీడీపీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరికలు





నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన టీడీపీ, బీఆర్ఎస్ నాయకులు 500 మంది టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్‌లో వివిధ పార్టీల నాయకులు చేరుతున్నట్టు వివరించారు. మరికొంత మంది కాంగ్రెస్‌లో త్వరలోనే చేరే అవకాశం ఉందనీ, దీంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విఫలమైయ్యారనీ, ప్రభుత్వం ద్వారా నిధులు తేవడంతో వెనబడ్డారని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అభి వృద్ధి చెందాలంటే, ప్రజలంత హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మంచాల మండల మాజీ జడ్పీటీసీ హునానాయక్, భీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మార సురేష్, లింగంపల్లి సర్పంచ్ పేర్కా వినోద మూర్తి, బొడకొండ సర్పంచ్ జటోత అలివేలు బుచ్చు నాయక్, ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, ఆరుట్ల మాజీ సర్పంచ్‌లు మేఘవత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ లాలగారి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గోరె మంగ విరిష్ గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.సలాం, మాజీ ఎంపీటీసీ నూకం ఉమా రాములు, నాయకులు ఎంపల్ల తిరుమలరెడ్డి, మాదరమోనీ హరీష్, కసరమోనీ రాజేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంరరెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లాటి జయనందము, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఏర్పుల రాజు, సీనియర్ నాయ కులు వింజమురి ప్రేమకర్ రెడ్డి, చీమల జంగయ్య, వేదిరే హనుమంత్ రెడ్డి, ఎండీ వాజిద్ ఉన్నారు.

కారు జోరుకు హస్తం బ్రేకులు..!

- రోజురోజుకూ గులాబీ హవా తగ్గుతున్న వైనం
- బీఆర్ఎస్ నుంచి జోరుగా కాంగ్రెస్‌లో చేరికలు
- గులాబీని వీడుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు
- బీఆర్ఎస్‌ను వీడిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్
- కుమ్మర సంఘానికి ఎమ్మెల్యే ఇచ్చిన హామీని విస్మరించారని ఆరోపణ





నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కారు జోరుకు హస్తం బ్రేకులు పడుతున్నాయి. నియోజక వర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హస్తం వైపు చూస్తున్నారు. రోజురోజుకూ కారు హవా తగ్గుతున్నట్టు కొట్టొచ్చి నట్టు కనిపిస్తుంది. ఇప్పటికే యాచారం మండలం పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్ మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. మండల వ్యాప్తంగా మరికొంతమంది అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారని జోరుగా సమాచారం వినిపిస్తుంది. అసంతృప్తితో ఉన్న క్యాడర్ అంతా హస్తం వైపు చూస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్ మాట్లాడుతూ కుమ్మరి సంఘానికి ఎమ్మెల్యే ఇచ్చిన హామీని విస్మరించినందుకే బీఆర్ఎస్‌ను వీడినట్టు ప్రకటించారు. మండల వ్యాప్తంగా చూసినట్లయితే సింగారం, మేడిపల్లి, తక్కళ్లపల్లి, నక్కగుట్ట తండా, మాల్, అయ్యవారిగూడ, మంతన్ గౌరెల్లి, యాచారం తదితర గ్రామాలకు చెందిన గులాబీ క్యాడర్ పార్టీ వీడుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద కాంగ్రెస్‌లో చేరికలపర్వం కొనసాగుతోంది. హస్తం కార్యకర్తలలో ఉత్సాహం పెరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చేరికల పర్వం పెరుగుతుంది. కాంగ్రెసులో చేరికలను ఉద్దేశించి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశారు. తనను నమ్మి కాంగ్రెస్‌లో చేరుతున్న క్యాడర్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల క్యాంప్ ఆఫీస్ దగ్గర అధికార పార్టీ నుంచి జోరుగా చేరికలు కొనసాగుతున్నాయని వివరించారు. మునుముందు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, నాయకులు గులాం అక్బర్, గజ్జి రామకృష్ణ, ఆంబోతు వెంకటేష్, గడల మల్లేష్, ముచ్చర్ల సంపత్, మోటే శ్రీశైలం, వివిధ పార్టీల నుంచి చేరిన వారు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- ఆమనగల్, కడ్తాల్ మండలాల్లో వేర్వేరుగా విస్తృత ప్రచారం
- ఆరు గ్యారంటీలకు ఎవరు గ్యారంటీ అంటూ ఎద్దేవా
- గుర్క, గోలి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్ అంటే అభివృద్ధి అని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కడ్తాల్ మండల కేంద్రములో జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జైపాల్ యాదవ్ సమక్షంలో కడ్తాల గ్రామానికి చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, డైరెక్టర్ లాయఖ్ అలి, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆమనగల్ మండలంలోని సీతారాం నగర్ తాండా గ్రామ పంచాయతీతోపాటు పులుగోనిపల్లి తదితర గ్రామాల్లో గోలి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పాలకులు 60 సంవత్సరాలలో చేయని అభివృద్ధి పనులను పదేండ్లలో పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు పలువురు గోలి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, సర్పంచ్లు లక్ష్మణ్ నాయక్, సోనా శ్రీను నాయక్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్, గండికోట శంకర్, పరమేష్, వెంకటయ్య, కళ్యాణ్ నాయక్, రైసల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

జైపాల్ యాదవ్ గెలుపుతోనే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండలంలోని ముద్విన్, మైసిగండి తదితర గ్రామాలలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న కల్వకుర్తి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించాలంటే అది జైపాల్ యాదవ్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ అండగా నిలిచి జైపాల్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా ముద్విన్ గ్రామానికి చెందిన 30 వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మైసిగండి గ్రామంలో సీనియర్ నాయకులు రామావత్ పాండు నాయక్ దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సక్రి, నాయకులు పత్య, గోపాల్, చందులాల్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.









కాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలు మానుకోవాలి

- చౌదరిగూడెం మండలాధ్యక్షులు సయ్యద్ హఫీజ్

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీ హత్యరాజకీయాలు మానుకోవాలని, మెదక్ ఎంపీ దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య అని బీఆర్ఎస్ చౌదరిగూడెం మండలాధ్యక్షులు సయ్యద్ హఫీజ్ అన్నారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు కాంగ్రెస్ పార్టీ రాజకీయాలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హఫీజ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రచారం చేస్తూ ఉండగా కాంగ్రెస్ కార్యకర్త ఆయనపై కత్తితో పొడవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాదేమో అనే భయంతో హత్య రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గెలవక ముందే ఇన్ని కుట్రలకు పాల్పడితే, రేపు అధికారంలోకి వస్తే రౌడీలుగా తయారువుతారని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి శూన్యమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాబూరావు, సర్పంచులు శివమౌళి, రవి, అక్రం, ఎంపీటీసీలు సత్యప్రమోదు రావు, డి.రాములు, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, కో-ఆప్షన్ సభ్యులు నర్సింగరావు, కొండి యాదయ్య, వెంకటేష్, నారాయణ రెడ్డి, మణయ్య తదితరులు పాల్గొన్నారు.

అంజన్న విజయం ఖాయం

- ఎస్బిపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు



అభివృద్ధికి పట్టం కట్టడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అభివృద్ధిని సాధించిన అంజన్నకు ముచ్చటగా మూడోసారి పట్టం కట్టేందుకు నియోజకవర్గ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బొప్పిడి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో బుధవారం ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి, రావిచేడ్ ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన జీ.రవితో పాటు పలువురు యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొప్పిడి వారికి కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడి కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు వసంత, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు పవన్, మల్లేష్, బండ లింగం యాదవ్, బాలరాజు, శ్రీశైలం, రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్క గూటి పక్షులే





- కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ
- కసిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు
- విజయవంతమైన విజయభేరీ సభ

నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్క గూటి పక్షులే అని కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరీ సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరై మాట్లాడారు. సకల జనుల కోసం ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో ప్రయోజనం పొందిన కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని చెప్పారు. మీ అందరి సహకారంతో ముందు ఆయన పదవికి ఎసరు పెట్టి ఆతర్వాత వారు దోచుకున్న డబ్బులను రాబట్టాలని యోచిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజల కలలను కల్లలుగా మార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు తాను రాజుగా భావిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో యుద్ధం చేస్తున్న కాంగ్రెస్‌కు అండగా నిలిచి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన వేడుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయంగా రైతులతో పాటు రైతు కూలీలకు చేయూత, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు తదితర పథకాలను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి గతంలో అప్పుల పాలై ఆత్మ హత్య చేసుకున్న జిల్లెల్ల తాండాకు చెందిన గిరిజన రైతు కుటుంబాన్ని రాహుల్ గాంధీ పరామర్శించి కాలినడకన వెళ్లి వారి వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఆయా మండలాల అధ్యక్షులు తెలగమల్ల జగన్, సబావత్ బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు వేలాదిగా తరలిన ప్రజలు

కల్వకుర్తి పట్టణంలో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొనేందుకు ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో వివిధ వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, కేతావత్ హీరాసింగ్ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దేవునిపడకల్ సర్పంచ్ శ్రీశైలం అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్, ఖానాపూర్, వీరన్నపల్లి, పడకల్, రాంపూర్, జూలపల్లి, వెల్జాల్ గ్రామాల నుంచి కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న ఏఐసీసీ రాహుల్‌గాంధీ ప్రజాభేరి సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు గుండ్రతి నాగమణి లింగం గౌడ్, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, నరసింహ, రఘుపతి రెడ్డి, సాయి రెడ్డి, మిన్నల వెంకటయ్య, రామ్‌లక్ష్మణ్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలి

- మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నాలుగోసారి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వర్ నరసింహ కోరారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్ టౌన్షిప్ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు బషీర్ భాయ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, నాయకుడు నీలెస్ ప్రసాద్, శ్రీరాములు, శ్రీకాంత్ నవీన్, కౌన్సిలర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 30 రోజులు కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి పని చేయాలని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, శ్రీరామ్, జంగయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, నాయకులు మోహన్‌లాల్, రాజు, శ్రీను, గోవర్ధన్ గౌడ్, వెంకటయ్య, శ్యామ్ సుందర్‌రెడ్డి, అభిలాష గౌడ్, రమేష్, సంపత్, అంజి, శ్రీశైలం, కృష్ణయ్య, జగన్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-షాద్ నగర్



ఎన్నికల ప్రచారంలో బాగంగా షాద్‌నగర్ పట్టణానికి రానున్న రాహుల్ గాంధీకి అశేష జనవాహిని మధ్య స్వాగతం పలకడానికి బూర్గుల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ సభ్యులు గ్రామం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి షాద్‌నగర్‌కు సుమారు వంద బైక్‌లతో బయలుదేరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా వారికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తనవంతు సహాయంగా రూ.4 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, నాయకులు నరసింహ, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి నన్ను ఆశీర్వదించండి







- కాంగ్రెస్ ఇచ్చే హామీలకు ఎవరు గ్యారంటీ
- అభివృద్ధికి మారుపేరైన బీఆర్ఎస్‌ను గెలిపించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ అన్ని మండలాలలో తను చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై అంజయ్య యాదవ్ ప్రజలను కోరారు. బుధవారం కేశంపేట మండలం చౌలపల్లి, మినమోనిపల్లి, బొదునంపల్లి, లేమామిడి, తుర్కలపల్లి, నాణ్యతండా, శ్యామ్‌రావు తండా, నిర్ధావెల్లి, తొమ్మిదిరేకుల, లింగంధన గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో అంజయ్య యాదవ్ కు మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటు పట్టిపోయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి పన్నాగం పన్నితే ప్రజలు ఏమాత్రం విశ్వసించకుండా కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఓటు అనే ఆయుధం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి తీర్పునిచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నదన్నారు. ముఖ్యమంత్రి ఎవరో తెలుసుకోలేక కుక్కలు చింపిన విస్తరాకు అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి పదవికే ఎవరనేది గ్యారెంటీ లేదు అట్లాంటిది ఆరు గ్యారెంటీలకు ఎవరు గ్యారంటీ అని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎక్కడ చూసిన అభివృద్ధి దర్శనమిస్తుందన్నారు. పార్టీలకు, కులమతాలు అతీతంగా గడపగడపకు సంక్షేమం చేరే విధంగా సంక్షేమ పథకాలను రూపొందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కలమ్మ వెంకటయ్య, శ్రీశైలం గౌడ్, పార్వతమ్మ వెంకటయ్య, సావిత్రి బాల్ రాజ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరెడ్డి, రాంబల్ నాయక్,తలసాని వెంకటరెడ్డి,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,అంజిరెడ్డి, జమాల్ ఖాన్,బాలరాజ్ గౌడ్, పల్లాటి కృష్ణయ్య, పల్లె నర్సింగ్‌రావు, తోట వెంకటేష్ ముదిరాజ్, యారం చంద్ర శేఖర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వేణుగోపాలాచారి, తిరుమల్ రెడ్డి, శ్రీనివాస్, పిప్పల్ల శేఖర్, ప్రేమ్ కుమార్ గౌడ్, మల్లయ్య, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దురహంకార దాడులు ఆపాలి

- పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీను నాయక్

నవతెలంగాణ-షాద్‌నగర్



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్ ముఖ్య కూడలిలో పాలస్తీనా సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీను నాయక్ పాల్గొని మాట్లాడారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలనీ, దాని సార్వభౌమత్వాన్ని కాపాడాలని కోరారు. ఇజ్రాయిల్ సాగిస్తున్న జాత్యాహంకార విధానాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు చనిపోయారనీ, వారికి ప్రపంచమంతా సానుభూతి వ్యక్తం చేయాలన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్యసమితిలో 140 దేశాలు తీర్మానం చేశాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు మైలారం జంగయ్య, రాములు, రమేష్, రెడ్య రవి, రాములు, కృష్ణ, అంజి, టికె నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను గెలిపించండి
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్
- బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి





ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి ఆశీర్వదించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామంలోని ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. స్థానిక సర్పంచ్ హైమావతి రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి నాయకులకు మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు మళ్లీ మొదలు అవుతాయని తెలిపారు. కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా అందుతున్నాయని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఉప్పల ట్రస్ట్ ద్వారా కరోనా కష్టకాలంలో 1450 మందికి ఉచితంగా కరోనా కిట్లు అందజేసినట్టు గుర్తు చేశారు. మాదాయపల్లి గ్రామంలో నా సొంతం ఖర్చులతో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గృహ నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేపడుతామని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లాపురం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, రైతు సమన్వయ అధ్యక్షులు నర్సింహా, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సింగిల్ విండో డైరెక్టర్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు , బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, భగవంతు, శేఖర్, యాదయ్య, సుధాకర్, యాదయ్య, దశరథం, శ్రీశైలం, పెంటయ్య, పరంజ్యోతి, శాంతయ్య మల్లేష్, అశోక్ అభిమానులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

'కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి'



నవతెలంగాణ-ధారూరు

ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్‌లో ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే ప్రభుత్వం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని రాంపూర్ గ్రామపంచా యతీ రాంపూర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాంపూర్ తండా వాసులకు వెన్నంటే ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రాజునాయక్ జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి వైస్ ఎంపీపీ విజయ్, పెద్ది అంజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ రాములు కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో గోపన్‌పల్లి గ్రామస్తులైన మున్నప్ప, నర్సింహా, రాములు, మైసమ్మ, లక్ష్మి తదితరులను ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపుకు ఏకతాటిపై పనిచేయాలని సాయిబాబా సూచించారు. కార్యక్రమంలో వార్డ్ మెంబెర్లు రాగం జంగయ్య యాదవ్, నరేష్ ఏరియా కమిటీ సభ్యులు రాచులూరి జగదీశ్ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భార్య ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-తాండూరు



తాండూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భార్య ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మళ్ళీ పట్టం కట్టాలని, సమస్యలు లేని తాండూరుగా తీర్చిదద్దుకుందామన్నారు. బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు సాధ్యమని ఇంటింటికి వెళ్లి బీఅర్ఎస్ మానిఫెస్టో వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తాండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్‌లు వెంకన్న గౌడ్, సంగీతా ఠాకుర్, అశ్విని, నాయకులు జావిధ్,అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండలాధ్యక్షులు రాములు పార్టీకి రాజీనామా



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం అధ్యక్షులు అశోక్ అడుగు జాడలో నడవాలనే ఉద్దేశంతో పార్టీ మారుతున్నారని బీఎస్పీ మండలాధ్యక్షులు అన్నారు. అశోక్ అధ్వర్యంలో చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, ఆయన ప్రజలకు సేవ చేయాలనే తపనను చూసి బీఎస్పీకి రాజీనామా చేశారని తెలిపారు. గురువారం ఎంపీ రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్టు తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం ముమ్మరం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రచారంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిపించాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజల ను కోరామన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకా లను ప్రజలకు తెలిపారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో నాలుగోసారి కిషన్‌రెడ్డి విజయం తథ్యమని, కిషన్‌రెడ్డికి మంత్రి పదవి రాబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆర్ల కృష్ణ, కొంతం యాదిరెడ్డి, మేతరి అశోక్, తుళ్ల దాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, వస్పరి బాబయ్య, మేతరి శంకర్, చంద్రకాంత్ రఘు, సుధాకర్, శ్రీశైలం, బొడ్డు శ్రీను, రవి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం



- జడ్పీటీసీ సభ్యులు ప్రమోదినీ దేవి

నవతెలంగాణ-యాలాల

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి అన్నారు. బుధవారం మండలంలోని కోకట్‌లో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తం రావు, తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఆ పార్టీని నమ్మి ఓటు వేస్తే గోసపడ తామన్నారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ మేని ఫెస్టోలోని అంశాలను వివరించారు. మండలంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులు, చేస్తున్న ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఇన్‌చార్జి సర్పంచ్ కృష్ణ, బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు రాణమ్మ, వార్డుసభ్యులు నరేష్, నాయకులు, కార్యకర్త లు, మహిళలున్నారు.

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాలనీ సభ్యులు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్‌కే తమ సంపూర్ణ మద్దతు అని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి కాలనీ అసోసియేషన్ సభ్యులు. మద్దతు ప్రకటించారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, ఫాయజ్, నర్సింగ్, రాములు, హైదరనగర్ డివిజన్ ముఖ్య నాయకులు వెంకటేష్ యాదవ్, రాజీ రెడ్డి, యాదగిరి గౌడ్, అర్జున్, విష్ణు, రాములు, శ్రీను, రామ్ బాబు, అబ్దుల్, సుందర్, రాజు, సిహెచ్‌వెంకయ్య, మాణిక్యం, బాలకృష్ణ, సూర్యనారాయణ, కిరణ్, ఎండిజలీల్‌లు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.



అగ్రి యూనివర్సిటీ పీఆర్ఓ వి.సుధాకర్‌కు పీహెచ్‌డీ పట్టా



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి వన్నోజ్ సుధాకర్ పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటో రియంలో జరిగిన స్నాతకోత్సవంలో అమెరికా కు చెందిన అడోబ్ సంస్థ సీఈవో, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి డాక్టర్ శాంతను నారాయన్ చేతులమీదుగా వి. సుధాకర్ పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. "నూతన వ్యవసాయ పరిజ్ఞానం, వంగడాల సమాచారం అందించడంలో మాస్ మీడియా పాత్ర, కమ్యూనికేషన్ సవాళ్ల తెలంగాణ సోనా కేస్ స్టడీ" అన్న అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో సుధాకర్ పరిశోధన నిర్వహించి పరిశోధన పత్రాలను 2022 మార్చిలో సమర్పించగా 2023లో పిహెచ్‌డి అవార్డ్ చేస్తూ యూనివర్సిటీ ప్రకటించింది. ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లా, దేవునితిర్మలాపురానికి చెందిన సుధాకర్ ఈ పరిశోధనకుగాను పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాను పరిశోధనా క్షేత్రంగా ఎంపిక చేసుకుని వ్యవసాయ రంగంలో భాగస్వాములైన రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు అభిప్రాయాలను సేకరించారు. పరిశోధనలో భాగంగా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడంలో ప్రసారమాధ్యమాల, సోషల్ మీడియా పాత్రను విశ్లేషించారు. రైతులకు సమాచారం అందించడంలో శాస్త్రవేత్తలు ఎదుర్కొంటున్న కమ్యూనికేషన్ సవాళ్ళను సమగ్రంగా విశ్లేషించారు. వన్నోజ్ సుధాకర్ సమర్పించిన పరిశోధన పత్రాన్ని ముగ్గురు ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్స్‌కు పంపించి సమగ్ర పరిశీలన జరిపిన తర్వాత 2023 మార్చిలో పిహెచ్‌డి అవార్డు చేస్తున్నట్లు ఉస్మాని విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో పిహెచ్‌డి అం దుకున్న సుధాకర్‌ను తోటి ఉద్యోగులు, ఉన్నతాధికారులు, రాజేంద్రనగర్ జర్నలిస్టులు, బంధుమిత్రులు అభినందించారు.

మా మద్దతు 'పైలెట్ 'కే



- కోకట్‌లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి
- రాష్ట్ర బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కరణం, తాండూర్ ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ముస్తఫా

నవతెలంగాణ-యాలాల

తమ మద్దతు తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డికే అనిరాష్ట్ర బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కరణం,తాండూర్ ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ముస్తఫా అన్నారు. తాండూర్ నియోజకవర్గంలో పల్లెలు, తండాల్లో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తం రావు, తాండూర్ ఏఎంసి డైరెక్టర్ ఎండి ముస్తఫా ఆధ్వర్యంలో కోకట్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నాగేంద్రప్ప, ప్యాట వెంకట్ రెడ్డి, భరత సింహారెడ్డి, కె. వెంకట్ రెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, వెంకటప్ప, నర్సిములు, మక్త మల్ రెడ్డి, ఇతరులకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి పి.విట్టల్ రెడ్డి గులాబీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.





మండల పరిధిలోని దాదాపూర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి కే.మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి హొటల్లో దోశలు వేయడం, విద్యార్థికి జడ వేయడంతో ఓటర్లను ఎంతో ఆకర్షింపజేశారు. మళ్లీ ఒకసారి కారు గుర్తుకు ఓటు వేసి మహేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.

నవతెలంగాణ-దోమ

బీఆర్ఎస్‌కు గెలుపునకు పని చేస్తామనడం సరికాదు



● కాంగ్రెస్ బీసీ నాయకులు

నవతెలంగాణ-తాండూరు

బీసీ సంఘం పేరుతో ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గెలుపునకు పని చేస్తామని బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ అనడం సరికాదని కాంగ్రెస్ బీసీ నాయకులు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని సమద్ ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కుల సంఘాలు రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పనిచేస్తామనడం సిగ్గుచేటన్నారు. ప్యాకేజీల కోసం కుల సంఘాల పేరును బదలాం చేయడం సరికాదన్నారు. కుల సంఘాలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండాలి కానీ ఓ పార్టీకి చెందిన వారికి మద్దతుగా ఉంటామని అనడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు లొంక నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఉత్తం చందు, మున్సిపల్ కౌన్సిలర్లు నీరజ బాలెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయ సంకల్పయాత్ర



● చౌడపూర్‌లో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. బీజేపీ విజయసంకల్పయాత్ర బుధవారం చౌడాపూర్ బీజేపీ మండలాధ్యక్షులు బందెయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. అంతకుముందు చౌడాపూర్ మండల కేంద్రంలోని శివాలయంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీ మారుతి కిరణ్ బూనేటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాలలో ఎలా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ..పరిగి నియోజకవర్గంలో విద్యా వైద్యం సరిగ్గా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తండాలకు రోడ్డు మార్గం సరిగా లేదని తెలిపారు. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీకే చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గులాబీమయమైన తోర్మామిడి



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ బుధవారం మండలంలోని మద్వాపుర్, తోర్మామిడి, బస్వాపుర్, బొపునారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధ్వపూర్‌లో దర్గాలో పూజలు నిర్వహించి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ తోర్మమిడిలోని గ్రామస్తులు స్వాగతం పలికారు. ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తోర్మామిడి గ్రామం మొత్తం గులాబీ మయంగా మారడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం, రైతు బంధు మండల అధ్యక్షులు ఖాజా పాష, రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అల్లపురం శ్రీనివాస్, మబ్బు రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని ఆశీర్వదించండి





● మంత్రి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

మరోసారి ప్రజలు నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం, పెద్ద నంది గామ, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌ను గతంలో అనేకమార్లు అధికారం ఇచ్చిన కరెంటు కోతలతో రైతులు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరగలేదన్నారు. 10 ఏండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రేవంత్ రెడ్డి ఎటువంటి అభివృద్ధి చేయలేదని, ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజల కష్టాలను పట్టించుకోలేని పరిస్థితి ఉండేది అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా, చుట్టపు చూపుగా వచ్చి అభివృద్ధి పట్టించుకోని నాయకులు కావాలా ఆలోచించుకోవాలన్నారు. వారంటీ లేని కాంగ్రెస్ పథకాలను నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, ఎరన్ పల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి కొత్త తండాలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని మదనపల్లి కొత్త తండా కాంగ్రెస్‌కు చెందిన సుమారు 150 మంది ఆ గ్రామ సర్పంచ్ కొర్ర దేవనాయక్ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ శాసనసభ్యులు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాత కొత్త వారందరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తండాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుందని అందులో భాగంగానే ప్రజలందరూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కె. చంద్రారెడ్డి సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి మాచర్ల మోహన్ రావు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కే. శంకర్, కే. నాను దేవా, ప్రసాద్, వినేష్, భాస్కర్, నరి, కుమార్, శ్రీను, బాబు వెంకటయ్య ఉన్నారు.

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ భార్య మెతుకు సబితా ఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి మెతుకు సబితా ఆనంద్ వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆలంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ... కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

ఆమనగల్‌కు 5న కేటీఆర్ రాక



● వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్



ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 5న మధ్యాహ్నం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమనగల్ పట్టణానికి విచ్చేస్తున్నట్టు కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి సభాస్థలి కోసం ఎంపిక చేసిన మాడ్గుల రోడ్ లో ఉన్న జూనియర్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేల మందితో కేటీఆర్ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఈనెల 3వ వారంలో కల్వకుర్తిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇటీవల కొంత మంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన నష్టమేమి లేదని అన్నారు. పార్టీకి పట్టు కొమ్మలైన కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఈకార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మెన్ ఎడ్మ సత్యం, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్, సర్పంచ్లు సోనా శ్రీను నాయక్, ఎంపీటీసీ సభ్యులు సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, నాయకులు ఖాదర్, ఖుద్దూస్, మహమ్మద్ మాసూమ్, ఎంగలి బాలకృష్ణ, జహంగీర్, నాగిళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా కాంగ్రెస్ బైక్ ర్యాలీ నిర్వహణ

● పలువురుపై కేసు నమోదు




నవతెలంగాణ- కొత్తూరు

ఎలాంటి అనుమతులు లేకుండా బైక్ ర్యాలీ నిర్వహించిన పలువురు కాంగ్రెస్ నాయకులు పై కేసు నమోదు చేసిన ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ కు చెందిన మహేందర్, పాశం కృష్ణ, పసుపుల చైతన్య, గాలి గూడెం శ్రీకాంత్, పిచ్చకుంట్ల జగన్, వన్నాడ శివ, కోస్గి కుమార్, నాగులపల్లి చంద్రయ్య లతో పాటు సుమారు 60 మంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు కొత్తూరు ఎఫ్ ఎస్ టి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

మహేశ్వరంలో సబితమ్మ గెలుపు ఖాయం

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజునాయక్



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజునాయక్, ఎస్టీ తండా ఎన్నికల ఇన్‌చార్జి సయ్యద్ ఆదిల్ అలీ అన్నారు. బుధవారం మండల పరిధి లోని ఎస్ఎతండా, దయాల గుండు తండా లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబిత ఇంద్రారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులే ఆమె గెలుపునకు నాంది అని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ రాజకీయాలకతీతంగా అందుతున్నాయని వివరించారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలుగా శ్రమిస్తున్న సబితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని తండా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మెగావత్ రాజునాయక్, మోతిలాల్ నాయక్, నియోజక వర్గం ఎస్టీసెల్ అధ్యక్షుడు లచ్యానాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ఆంగోతు గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ రవినాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి గోగు కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష ఆధ్వర్యంలో ఆ బాధిత కుటుంబానికి రూ. లక్షా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోగు కుమార్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చారు. చిన్న వయసులో అతను అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చివరింత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శివలీల, ఉప సర్పంచ్ సత్తమ్మ, డైరెక్టర్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపతిని కలిసిన మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ -ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్ గూడాలో బుధవారం మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు లక్ష్మీపతిగౌడ్ నివాసంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆమెను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, జడ్పీటీసీ మహిపాల్, పటేల్ గూడ మాజీ సర్పంచ్ పాశం భాస్కర్‌గౌడ్, కార్యకర్తలు తదితరులున్నారు.

అభివృద్ధి వైపే ప్రజలు

● 15 ఏండ్లుగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి
● మరోసారి ఆశీర్వదిస్తే ఇబ్రహీంపట్నం నియోకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, మరోసారి ఆశీర్వదిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మంచాల, తిప్పాయి గూడ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వారు 200 మంది మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరవేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ చేయని అభివృద్ధిని పదేండ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజక ప్రజలు అమూల్యమైన మీ ఓటును కారు గుర్తుకు వేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాత్రోత బహదూర్ నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వన పర్తి బద్రీనాథ్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ జానీపాషా, నారి యాదయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మొద్దు సికిందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎడమ జంగారెడ్డి, మంచాల గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజేష్, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై చేరికలు

● కాంగ్రెస్ నోముల గ్రామాధ్యక్షులు పాశం వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ పల్లాటి జయనందము
● నోములలో టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మంచాల

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ఆరు గ్యారంటీ పథకాలను చూసే వివిధ పార్టీల వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ నోముల గ్రామ అధ్యక్షులు పాశం వెంకటేష్ గౌడ్,ఎం పీటీసీ పల్లాటి జయనందము తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నోముల గ్రామంలో టీడీపీ నాయకులు, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ఆరు గ్యారంటీ పథకాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ, అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు ఏంపల్ల తిరుమల్ రెడ్డి, మాదమోని హరీష్, కసరమోని రాజేష్, ఐతరాజు రాజు తదితరులు 20 మంది చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు గంట కృష్ణ, ప్రధాన కార్యదర్శి దూసరి శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి మంగాలారం మహేష్, ప్రచార కార్యదర్శి పల్లాటి బాల్ రాజ్, సలహా దారులు పల్లాటి జంగయ్య, సీనియర్ నాయకులు పల్లాటి రవీందర్, మోకిళ్ళ ఉపేందర్ రెడ్డి, కంద కట్ల జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య



నవతెలంగాణ-పరిగి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య అన్నారు. పాలస్తీన దేశంపై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని, పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, పాలస్తీన సర్వభౌమతాన్ని కాపాడాలని బుధవారం సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని బస్టాండ్ ఎదుట నేషనల్ హైవే రోడ్డుపై పాలస్తీనా దేశానికి సంఘీభావం ప్రకటించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతీ అహంకార విధానాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాపై జరుగుతున్న దాడిని మానవత కోణంలో ప్రజలు ఆలోచించాలని కోరారు. పాలస్తీనా దేశంలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు చనిపోయారని వారికి ప్రపంచమంతా సానుభూతి ప్రకటించాలన్నారు. పాలస్తీనాపై దాడులు వెంటనే ఆపాలని ఐక్యరాజ్యసమితిలో 140 దేశాలు తీర్మానిస్తే, భారతదేశం పాల్గొనక పోవడం బాధాకరమన్నారు. ఇది భారతదేశానికి అవమాన కరమన్నారు. ఇప్పటివరకు భారత దేశం బాధితుల పక్షాన నిలబడిందని, బాధితులకు సంఘీభావం తెలిపేదని, కానీ మోడీ వచ్చాక ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చి బాధితుల వైపు నిలబడకుండా దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ వైపు నిలబడడం దుర్మార్గమన్నారు. పాలస్తీనను పూర్తిస్థాయిలో నాశనం చేయడానికి ఇలాంటి దుర్మార్గానికి పాల్పడుతుందని అన్నారు. అంతర్జాతీయ సూత్రాలకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ వ్యవహరి స్తుందన్నారు. దీనికి కారణం ఇజ్రాయిల్ దేశానికి అమెరికా ఆర్థికంగా, యుద్ధ సామాగ్రి అందజేసి దాడు లను ప్రోత్సహించడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే రెండు దేశాల మధ్య ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని దాడులను ఆపాలని, శరణార్థులకు సహాయ సహకారాలు అందించి, ప్రపంచం మానవత్వాన్ని చాటుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి హబీబ్ , యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎహ్.సత్తయ్య, రఘురామ్, లాలయ్య రైతు సంఘం నాయకులు, సత్యయ్య, శివ, ప్రభు, రాంచంద్రయ్య, ఆసిద్, నరేష్, బాబు, రమేష్ నర్సింహా పాల్గొన్నారు.

మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపం చెంది ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-మంచాల

మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపం చెంది, ఇంటర్ విద్యార్థి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కాగజ్ ఘట్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మంచాల సీఐ కాశీవిశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్ ఘట్ గ్రామానికి చెందిన మచ్చ చరణ్ (17) తనకు ఇంటర్ మొదటి సంవత్సరంలో మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపానికి గురై, సిరి వెంచర్ సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో చీరతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్య పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

